# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 22, నవంబరు, 2014

రాష్ట్ర హైకోర్టులో ఇద్దరు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లాకు చెందిన పి.వినోద్ కుమార్, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన డి. రాంరెడ్డిలను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియమించింది. వీరి పదవీకాలం మూడు సంవత్సరాలు ఉంటుందని, రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆధ్వర్యంలో పనిచేస్తారని జీఓలో పేర్కొన్నారు. అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియమించినందుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు వినోద్‌కుమార్, రాంరెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.

---

సిపిఆర్ఓ టు సిఎం